ఉచితంగా మూలగౌరి నోము పూజా సామగ్రి

ముషీరాబాద్, జనవరి 13: సంక్రాంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం శ్రీవాసవి స్వర్ణనిధి రాంనగ ర్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మూలగౌరి నోము పూజా సామగ్రి, కానుకలను శనివారం ఆ సంస్థ ప్రతినిధులు వి.అరుణకుమారి, అపర్ణ, మమత, స్వర్ణరాణి, దుర్గ పంపిణీ చేశారు. సంస్థ చైర్మన్ చందా ప్రకాశ్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి మల్లికార్జున్, రాంనగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షు డు వి.సుధాకర్‌గుప్తా పాల్గొన్నారు.

రైలు ఢీకొని కూలీ మృతి

కాచిగూడ, జనవరి 13: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని కూలీ మృతిచెందిన ఘటన కాచిగూడ రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య కథనం ప్రకారం.. కూలీ చేసుకుంటూ జీవనం సాగించే అలంపూర్ ప్రాంతానికి చెందిన లక్ష్మ య్య కుమారుడు బుచ్చయ్య శుక్రవా రం అర్ధరాత్రి తిమ్మాపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా అదే సమయంలో వచ్చిన 09519 రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు.

అనాథ పిల్లలకు పతంగుల పంపిణీ

అంబర్‌పేట, జనవరి 13: నల్లకుంట డివిజన్ టీఆర్టీ కాలనీలో గల స్ఫూర్తి అనాథ పిల్లలకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శివసేన ఆధ్వర్యంలో శనివారం పతంగులను పంపిణీ చేశారు. శివసేన రాష్ట్ర ప్రధా న కార్యదర్శి ఎ.సుదర్శన్, అధికార ప్రతినిధి గౌట్ గణేశ్, హైకోర్టు అడ్వకేట్ పెంటం రాజేశ్ తదితరులు అనాథ ఆశ్రమానికి వెళ్లి అక్కడి పిల్లలకు పతంగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఇన్‌చార్జి దిలీప్‌కుమార్, వార్డెన్ సుమబాల పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గులు
విజేతలకు బహుమతులు

నెమలినగర్ కాలనీలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్

మణికొండ, జనవరి 13: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి నేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ తెలిపారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ 11వ వార్డు నెమలినగర్ కాలనీలో కౌన్సిలర్ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మీనా ముత్యాలు, శ్వేతాకిరణ్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు అహ్మద్‌షాఖాన్, యాలాల నరేశ్, రాజశేఖర్, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ కళాశాలలో..

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విజ్ఞాన్ కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గౌరీ సతీశ్ అభినందించారు.

- బండ్లగూడ, జనవరి 13

రాజేంద్రనగర్‌లో..

బండ్లగూడ, జనవరి 13: రాజేంద్రనగర్ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో రాజేంద్రనగర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడిల పద్మావతి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అమరేందర్, అత్తాపూర్ కార్పొరేటర్ మోండ్ర సంగీతాగౌరీశంకర్ హాజరై బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి తలారి సరిత, రెండో బహుమతి పుష్ప, మూడో బహుమతి పూజిత, నాలుగో బహుమతి సరస్వతి, ఐదో బహుమతి వరలక్ష్మి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, జిల్లా కార్యదర్శి ఎం.కొమరయ్య, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వీణా సేవక్, సరితారెడ్డి, స్వప్నారెడ్డి, వేణుగోపాల్, వై.హరగోపాల్, సిద్ధేశ్వర్, నరేశ్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులను అందజేస్తున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

బంజారాహిల్స్, జనవరి 13: పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ రోడ్ నం.10లోని గౌరీశంకర్ కాలనీలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో విజేతలకు ఖైరతాబాద్ కార్పొరేటర్, ఫౌండేషన్ చైర్మన్ పి.విజయారెడ్డి బహుమతులు అందజేశారు.

ఆరాంఘర్ చౌరస్తాలో బస్సులు ఎక్కేందుకు పోటీపడుతున్న ప్రయాణికులు

పల్లెకు పయనం..

- పండుగ కావడంతో సొంతూళ్లకు జనాలు
- ప్రయాణికులతో కిక్కిరిసిన బస్‌స్టాప్‌లు

వాహనాలతో కిక్కిరిసిన ప్రధాన రహదారులు

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 13: సంక్రాంతి పండుగ సందర్భంగా పట్నం వాసులు పల్లెబాట పట్టారు. శుక్రవారం నుంచి పాఠశాలలకు సెలువులు కావడంతో గమ్యస్థానాలకు బయలుదేరారు. దీంతో నగరంలోని ఆరాంఘర్ చౌరస్తా బస్‌స్టాప్ కిక్కిరిసిపోయింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా తెలంగాణ ఆర్టీసీ అదనపు బస్సులు నడుపుతున్నది. అయినా బస్సులు సరిపోకపోవడంతో ప్రయాణికులు రోడ్లపైనే పడిగాపులు కాస్తున్నారు. ఆరాంఘర్ చౌరస్తా నుంచి కర్నూల్, వికారాబాద్, షాద్‌నగర్, గద్వాల ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు భారీగా చేరుకోడంతో ఉదయం నుంచే రద్దీ వాతావరణం నెలకొన్నది.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఎస్‌టీయూ రాజేంద్రనగర్ మండల నూతన సంవత్సర ఉపాధ్యాయ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్. చిత్రంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్‌రెడ్డి, ఎస్‌టీయూ మండల అధ్యక్షుడు ఎస్.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి పి.వెంకటయ్య, ప్రధానోపాధ్యాయుడు కిషన్, ఉపాధ్యక్షులు నరసింహ చారి, ఎం.రమాదేవి, ఎం.మాధవి తదితరులు

- బండ్లగూడ, జనవరి 13

పారిశుధ్య సిబ్బందికి బట్టలు పంపిణీ

బంజారాహిల్స్, జనవరి 13: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కువద్ద జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ నాయకుడు సీఏ.వేణుగోపాలస్వామి బట్టలు పంపిణీ చేశారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు కొత్త బట్టలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేత మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నగుట్ట వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ప్రత్యేక పూజలు.. అన్నదానం

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 13: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని వెంకన్నగుట్టపై కొలువైన భూనీల సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వేంకటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే దేవాలయంలో అలంకరణ, దీపారాధన, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. టీఎన్‌జీవోస్ కాలనీ, పద్మశాలిపురంతో పాటు స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. దాతలు పులిజాల వివేకానంద, సానెం యాదగిరిగౌడ్, తనేం కృష్ణ సహకారంతో మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

బంజారాహిల్స్ రోడ్ నం.14లోని వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించిన దృశ్యం

నేడు గోదాదేవి కల్యాణం

ఆలయాల్లో ఏర్పాట్లు పూర్తి

బంజారాహిల్స్, జనవరి 13: నెలరోజుల పాటు కొనసాగిన ధనుర్మాసోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే గోదాదేవి కల్యాణ మహోత్సవాలకు ఆలయాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. బంజారాహిల్స్ రోడ్ నం.14లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించనున్న గోదాదేవి కల్యాణ మహోత్సవానికి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించారు. శ్రీనగర్ కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 10గంటల నుంచి గోదా రంగనాథ స్వామి కల్యాణం నిర్వహించనున్నామని ఆలయ ఈవో లావణ్య తెలిపారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ ప్రాంతాల్లోని పలు వైష్ణవ ఆలయాల్లో గోదాదేవి కల్యాణం కోసం ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు.

హైకోర్టులో ఖాళీలను భర్తీ చేయాలి

కవాడిగూడ, జనవరి 13: హైకోర్టులో అడ్వకేట్‌లకు సంబంధించిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామిని కలిసి వినతిపత్రాన్ని అందజేసినట్లు మాదిగ యువ సేన రాష్ట్ర అధ్యక్షుడు నవీన్‌రాజు తెలిపారు. అసిస్టెంట్ ఫ్లీడర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, స్టాండింగ్ కౌన్సిల్ అడిషన ల్, అడ్వకేట్ జనరల్ పోస్టుల్లో దళితులకు సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

మోదీ పాలనలో పేదలకు తీవ్ర ఇబ్బందులు

హిమాయత్‌నగర్, జనవరి 13: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ నగర కార్యదర్శి ఎస్.ఛాయదేవి ఆరోపించారు. శనివారం హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. బడా కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ సామాన్య ప్రజలపై కేంద్రం భారం మోపుతుందని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కారం చేయడంతో పాటు నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ విధానాలను ప్రజా ఉద్యమాలతో ఎండగట్టాలని పిలుపు నిచ్చారు.

సెక్యూరిటీ గార్డులపై దాడి.. కేసు

బంజారాహిల్స్, జనవరి 13: హీరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సీఈవో నౌహీరాషేక్‌కు సంబంధించిన స్థలంలోకి ప్రవేశించిన రౌడీలు వీరంగం సృష్టించడంతో పాటు అడ్డుకున్న సెక్యూరిటీ గార్డులపై దాడికి పాల్పడ్డ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. షేక్‌పేట సమీపంలోని ఎస్ఏ కాలనీలో హీరా గ్రూప్ సీఈవో డా.నౌహీరా షేక్‌కు చెందిన 33వేల గజాల స్థలం ఉంది. ఈ స్థలంలో వివాదాల నేపథ్యంలో గత ఏడాది మార్చిలో ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించి స్థలాన్ని నౌహీరా షేక్‌కు చెందినదిగా నిర్ధారించారు. అప్పటినుంచి అక్కడ సెక్యూరిటీ సిబ్బందిని నియమించారు. కాగా శుక్రవారం తెల్లవారుజామున 5.30 గంటలకు సుమారు 50 మంది గుండాలు దౌర్జన్యంగా స్థలంలోకి ప్రవేశించి కర్రలు, కత్తులతో అక్కడున్న సెక్యూరిటీ గార్డులపై దాడికి పాల్పడ్డారు. దీంతో పాటు సెక్యూరిటీ గార్డుల వద్ద ఉన్న రూ.50వేల నగదు లాక్కుని.. తీవ్ర భయభ్రాంతులకు గురిచేశారని విధులు నిర్వహిస్తున్న బచ్చు బంటి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితులపై ఐపీసీ 147,148, 324, 379 రెడ్‌విత్ 149 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సంక్రాంతి సంబరాలు

జూబ్లీహిల్స్, జనవరి 13: యూసుఫ్‌గూడ శ్రీకృష్ణానగర్‌లోని శ్రీసాయి సరస్వతి విద్యానికేతన్‌లో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాలలో సంక్రాంతి శోభ ఉట్టిపడింది. గ్రామీణ వేషధారణతో సంగీత, నాట్య ప్రదర్శనలు చేసిన చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో చిన్నారులు చురుగ్గా పాల్గొన్నారు. ఆయా పోటీల్లో విజేతలకు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులకు పాఠశాల చైర్‌పర్సన్ శిరీష శంకర్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎస్‌వీ పాఠశాలలో సంక్రాంతి వేడుకలలో పాల్గొన్న చిన్నారులతో పాఠశాల చైర్‌పర్సన్ శిరీష శంకర్

అయోధ్య ఆహ్వాన పత్రికలకు పూజలు

ఈ నెల 22న అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం జరగనున్న సందర్భంగా గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ శ్రీమైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. శనివారం ఆలయ పూజారులు సత్యం, గోపీ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముల అంక్షింతలు, రామమందిర ఆహ్వాన పత్రికలకు పూజలు నిర్వహించి ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జైస్వాల్ గార్డెన్ అధ్యక్షుడు, కరసేవకుడు చింతల శ్రీనివాస్‌ముదిరాజ్, ప్రతినిధులు ఎన్ రమేశ్‌గౌడ్, ప్రసన్నాంజనేయులు, రామాగౌడ్, మధుసూదనాచారి, వినోద్‌కుమార్, అనిల్‌చారి తదితరులు పాల్గొన్నారు.

- గోల్నాక, జనవరి13

గోదాదేవి తిరుప్పావై సీడీ ఆవిష్కరణ

కలహంపి ఆర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో సినీ కవి డాక్టర్ వడ్డెపల్లి కృష్ణ రచించిన 'గోదాదేవి తిరుప్పావై' తెలుగు గీతాల సీడీని బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దూరదర్శన్ కేంద్రం డైరెక్టర్ కె.కామేశ్వరి, ఆచార్య టీ గౌరీశంకర్, గాయని వీకే దుర్గ, డాక్టర్ శ్రీభాష్యం యదుమోహన్ పాల్గొన్నారు.

- ముషీరాబాద్, జనవరి 13

హెచ్చరిక

తేది 04-01-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ మహమ్మద్ తాహెర్ తండ్రి మాలిక్ మహమ్మద్ వహీద్ ని॥ కామారెడ్డి గారు తన స్వంత భూమి సర్వే నం.91/2 రక్బా ఎ. 0-12 గు॥ 94/1 రక్బా ఎ. 0-17 గు॥ 93/4బి రక్బా ఎ. 0-12 గు॥ స.నెం. 95 రక్బా ఎ. 2-03 గు॥ మొత్తం రక్బా ఎ 3-04 గు॥ లేదా 15,004 చ॥గ॥లు నాలా మార్పిడి నంబరు ఎ/1399/2019, ఎ/1688/2019 ఆర్.డి.ఓ. కామారెడ్డి ద్వారా జారీ చేయబడిన, సరంపల్లి గ్రామము, కామారెడ్డి మండలం మరియు జిల్లాలో గల వ్యవసాయేతర భూమి విషయంలో శ్రీ అమర్ అబ్దుల్లా తండ్రి అబ్దుల్లా బిన్ హసన్ ని॥ కామారెడ్డి గారితో విక్రయ ఒప్పంద పత్రము మరియు అవగాహన తాఖీదు తేది **18-09-2021 (Agreement of Sale Cum Mou Dt. 18-09-2021)** ద్వారా చేసుకున్న ఒప్పందము మరియు తదనుబంధ నియమములు శ్రీ అమర్ అబ్దుల్లా గారు ఉల్లంఘించి నందువల్ల పైన పేర్కొన్న ఒప్పంద పత్రము తేది 18-09-2021 ను, నా క్లయింట్ చట్టపరమైన నోటీసు తేది 24-05-2023 ద్వారా సదరు కొనుగోలుదారుకు యిచ్చి, సదరు ఒప్పంద పత్రమును రద్దు పరచడం అయినది. కావున పై భూమిపై శ్రీ అమర్ అబ్దుల్లా గార్కి ఎలాంటి హక్కులు గాని, అధికారం గాని లేవు అని తెల్పుచున్నాను. అందువలన, సదరు వ్యక్తితో, నా క్లయింట్‌కు చెందిన పై భూమి విషయంలో ఎలాంటి ఒప్పందాలు, లావాదేవీలు జరిపిన యెడల అవి చెల్లనేరవని గ్రహించగలరు. ఒకవేళ ఈ ప్రకటనను విస్మరించి ఏ వ్యక్తి గాని, సంస్థ గాని నా క్లయింట్ స్వాధీనంలో నున్న భూమి/స్థలము యందు ఏదైనా విక్రయ ఒప్పంద లావాదేవీలు జరిపినచో, అట్టి దానికి వారే పూర్తి బాధ్యులు కాగలరు మరియు నా క్లయింట్ తీసుకునే తదుపరి చట్టపరమైన చర్యలను ఎదుర్కొనవలసి ఉంటుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

వ్యవసాయేతర భూమి వివరములు

వ్యవసాయేతర భూమి మొత్తం రక్బా ఎ. 3-04 గు॥లు లేదా 15,004 చ॥గ॥లు సర్వే నంబర్లు 91/2, 94/1, 93/4బి, 95 (నాలామార్పిడి నెం. ఎ/1399/2019, ఎ/1688/2019 రెవెన్యూ డివిజనల్ అధికారి కామారెడ్డి గారి ద్వారా ఆమోదం తెలుపబడినది)

హద్దులు

ఉత్తరము : 80-0 ఫీట్ల రాష్ట్ర రోడ్డు సరంపల్లి వైపు వెళ్ళే మార్గము
దక్షిణము: శ్రీ ఎ. రాజయ్య, శ్రీ ఎ. బాపురాజు, శ్రీ ఎ. నర్సయ్య, రాములు, సిద్ధిరాములు గార్లకు చెందిన భూమి
తూర్పు : 200-0 ఫీట్ల జాతీయ రహదారి
పడమర : శ్రీ ఎ. రవి, శ్రీ ఎ. లింగం, శ్రీ పి. సుధాకర్, చిన్న నర్సయ్య, లక్ష్మి, గార్లకు చెందిన భూమి, సరంపల్లి గ్రామ శివారు, కామారెడ్డి మండలం మరియు జిల్లాలో గలదు.

సం/- కె. మాణిక్‌రావు, న్యాయవాది
ఇం.నం. 5-5-254, వివేకానంద కాలనీ, కామారెడ్డి జిల్లా
సెల్: 9440170700